ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 13 | జూన్ | 2024




## నీట్ లీకేజీపై నిరసనలు పట్టవా?



లోపలి.. పేజీలో..

# సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

## గ్రామాల్లో,పట్టణాల్లోపరిసరాల శుభ్రతపాటించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు చర్యలు చేపాట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.వర్షాకాలపు అంటు వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం పంచాయితీరాజ్,వైద్య శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.రోడ్లు,ముఖ్య కూడళ్లు, డ్రైనేజి లలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.డెంగ్యూ,మలేరియా,అతిసార, అమీబియాసిస్ వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాల్లో పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు.క్లోరినేషన్ చేపట్టిన తర్వాతే ప్రజలకు మంచినీటిని,పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పారశుధ్య సిబ్బంది తడి.పోడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని వారానికి రెండు రోజులు డ్రై డే పాటించాలని ఆదేశించారు.ఆశా,ఏఎన్ఎం.పంచాయితీ కార్యదర్శులు,అంగన్వాడి పారిశుధ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యాధులు ప్రమలకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ నెల 12 నుండి 19 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహించాలని ఆదేశించారు.అలాగే గ్రామీణ ప్రాంతాలలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అధికాదరులను ఆదేశించారు.ఇప్పటి వరకు వసూలు చేసిన ఇంటిపన్ను,పెండింగ్ పనులను మండలాల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో చేపడుతున్న మిషన్ భగీరథ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మండలాల వారిగా పూర్తయిన సర్వే వివరాలు సమీక్షించారు.

## ప్రతి ఇంటికీ నీరు



### జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష

**ప్రజాపక్షం/పెగడపల్లి:** ప్రతి ఇంటికి మిషన్ భగీరథ రక్షిత మంచినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాష అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో ఇంటింటికి నిర్వహిస్తున్న మిషన్ భగీరథ సర్వేలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ అనంతరం మిషన్ భగీరథ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ త్రాగునీరు అందుతుందా లేదా? అని పరిశీలించి సర్వే చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో 2,21,000 ఆవాసాలను పంచాయతీ కార్యదర్శులు సర్వే చేశారని తెలిపారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల వరకు పెగడపల్లి మండలంలో 1169 ఆవాసాలలో పంచాయతీ కార్యదర్శులు సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిపివో దేవరాజ్, ఆర్డీవో మధుసూధన్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ లక్ష్మి నారాయణ, డీఆర్డీవో, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ అధికారులు, తదితరులున్నారు.

## ప్రోత్సాహకాలు సద్వినియోగం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** ప్రభుత్వం అందించు ప్రోత్సహకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బెస్ట్ అవెలబుల్ స్కూల్‌లలో ఉచిత ప్రవేశాలకు సంబంధించాన లక్కీడ్రాను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కీ డ్రా లో ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ లక్కీ డ్రా లో భాగంగా జిల్లాలో ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి లో 49 ఉచిత ప్రవేశాలకై బాలికలు 16 బాలురు 33 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేశారు.ఐదవ తరగతిలో ప్రవేశాలకై 52 మంది విద్యార్థులకు ఎంపిక చేశారు. సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,జిల్లా షెడ్యూల్ కులాల అధికారి రాజేశ్వర్ గౌడ్,ఏఎస్ఓ లత,సూపరింటెండెంట్ శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించండి



మెయిన్ పేజీల్లో

## చంద్రబాబు స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన అభిమాని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోత్కూరి రాజేందర్ గౌడ్ రక్తదానం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ఆయన నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని అన్నారు. ఆయనను స్ఫూర్తిదాయకంగా తీసుకుని ఐదు సంవత్సరాల పరిపాలనలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు.

## ఇన్‌చార్జి ప్రిన్సిపాల్స్ నియామకం

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :**కాగజ్ నగర్ మండలం చింతగూడ బలగాల లోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో ఇంచార్జ్ ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ సొసైటీ సెక్రటరీ ఐషా మస్రత్ ఖానం ఆదేశాలు జారీ చేశారు. పొరుగు సేవల విధానంలో పని చేసిన ప్రిన్సిపాల్స్‌ను తొలగించి అదే పాఠశాల, కళాశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ పిజిటిలను ప్రిన్సిపల్స్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మైనారిటి గురుకుల బాలుర పాఠశాల, కళాశాల బాలురు 1కు షాగుఫ్తా ఫిర్దౌస్ (పిజిటి ఇంగ్లీష్), మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల కళాశాల బాలురు 2కు సుచరిత మేరీ (పిజిటి ఇంగ్లీష్)ను నియమించారు. ఈ మేరకు నూతన ప్రిన్సిపాల్స్‌గా వారు బాధ్యతలు స్వీకరించారు.

## ఎస్పీని కలిసిన సిఐ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్ బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలను కలిశారు.జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.

## ఆవుల పట్టివేత

**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలంలోని దని గ్రామం చించోలి మధ్య శివారులో ఆవులను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు హిందూవాహిని కార్యకర్త అఖిల్ గౌడ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.దీంతో పోలీసులు ఆవులను తరలిస్తున్న ఆటోని పట్టుకొని నిర్మల్ గోశాలకు తీసుకువెళ్లారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## నిశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిశాంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు గొల్లపల్లిలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాద్యతలు తీసుకున్నప్పటి నుండి మండలంలోన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ముస్కు నిశాంత్ రెడ్డి రాబోయే రోజుల్లో ఇంకా అనేక పదవులు చేపట్టాలని ప్రజలకు మరింత సేవలు అందించాలని వారు అన్నారు. జన్మదినం సందర్భంగా బీదలకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ నాయకులున్నారు.

# అంగన్‌వాడీ ఎదుటే.. రాజకీయాల అడ్డ

**ప్రజాపక్షం / బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఎమ్మార్సి భవనాన్ని కబ్జా చేసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎంపిపి, ఎంపిడివో, ఎంపీవో కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయాలని బుగ్గారం మండల అభివృద్ధి కమిటి అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి లు స్థానిక తహశీల్దార్ కు, ఎంపిడివో కు విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు స్వయంగా తహశీల్దార్ మాజిద్, ఎంపిడివో మాడిషెట్టి శ్రీనివాస్ లను కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేసి, వాస్తవ పరిస్థితులను వివరించారు. గతంలో అద్దె భవనంలో ఉన్న ఎంపిపి కార్యాలయాన్ని రాజకీయంగా ఎమ్మార్సీ భవనంపై కన్ను పడి కబ్జా చేసి అక్రమంగా ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ఉన్నతాధికారుల నుండి గానీ, ప్రభుత్వం ద్వారా గానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా కబ్జా చేసి ఎంఆర్ సి భవనంలో ఎంపిపి కార్యాలయాన్ని కొనసాగించడం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, నాయకులకు తగదన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంగన్ వాడీ కేంద్రానికి ఎదురుగా గల ఎమ్మార్సీ భవనంలో ఎంపిపి కార్యాలయం కొనసాగడం వలన రాజకీయ నాయకుల, కార్యకర్తల అడ్డాలు, ఇదే సాకుగా భావించి మద్యం ప్రియులు, గంజాయి ప్రియులు కూడా అక్కడే అడ్డాలు వేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వారు వివరించారు. వీటి వలన పాఠశాలలోని ఆడ పిల్లలకు, మహిళా టీచర్లకు, అంగన్ వాడీ టీచర్లకు, పిల్లల తల్లులకు, అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీలకు, మహిళలకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బంది

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో అమర్చిన స్తంభాల యొక్క విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారి జనజీవనానికి ఇబ్బందికరంగా ప్రాణాంతకరంగా మారిందని గల్లీ వాసులు వాపోతున్నారు.ఇదే విషయమే గత మూడు సంవత్సరాల నుండి విద్యుత్ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం శూన్యం అని స్థానికులు అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ఆదివాసీ తెగలకు అన్యాయం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** 2024/25 విద్యా సంవత్సరానికి గాను గిరిజన బాలబాలికల బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల ఎంపికలో ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య అన్నారు.జిల్లా కలెక్టర్ సమక్షంలో ఎంపిక చేసిన ఏకపక్షంగా ఒకే తెగకు 22 విద్యార్థులను ఎంపిక చేయడం నిర్మల్ జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన ఆదివాసులకు,నాయకపోడు తెగకు పూర్తిగా అన్యాయం జరిగిందని జిల్లా కలెక్టర్ మరోసారి సమీక్షించాలని అన్నారు.అసలైన ఆదివాసులను పక్కనపెట్టి వలసవాదులైన లంబాడాలని ఎంపిక చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని,ఇప్పటికైనా ఎంపికలో జరిగిన అన్యాయాన్ని సరి చేసుకోవాలంటే 9 తెగలలో న్యాయం జరగాలని లేదంఏ కలెక్టరేట్ ముట్టడి చేస్తామని అన్నారు.డి.టిడిఓ కార్యాలయంలో మొత్తం లంబాడాల ఉద్యోగులే ఉండడం వలన ఆదివాసి తెగలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని ఆదివాసితెగలకు చెందిన వారిని డిటిడిఓగా నియమించాలని లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.ఇప్పటికైనా ఆదివాసి తెగలు జరిగిన అన్యాయాన్ని,న్యాయం చేసే విధంగా వెస్ట్ అవైలబుల్ ఎంపికను రద్దుచేసి మరోసారి ఎంపిక చేయాలన్నారు.నాయకపోడు తెగకు చెందిన విద్యార్థి ఎంపిక కాగా,పిటిజి నుండి నటుగురు విద్యార్థులు ఎంపిక చేశారని,గోండు తెగ నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేశారని,అంటే అదిలాబాద్ జిల్లా మొత్తం లంబాడాలే ఉన్నారా...? అని ప్రశ్నించారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి,ఆదివాసి తెగలకు న్యాయం చేయాలని,లేదంతటే గతంలోగే మరోసారి ఉద్యమం చేయాల్సి ఉంటుందని అన్నారు.

## అభివృద్ధి పేరిట మనుషుల మధ్య చిచ్చు



**ప్రజాపక్షం/ముథోల్:**అందరు కలిసుంటేనే గ్రామాభివృద్ధి సాధ్యం మరి కొందరు గ్రామస్తులు ఇంత మంచి నానుడి సద్భావనతో మెలగకుండా అభివృద్ధి పేరిట తోటి మనుషుల్లో తారతమ్యం సృష్టిస్తున్నారు.నియోజకవర్గంలోని కుబీర్ మండలంలో గల పార్డికె గ్రామంలో ఇలాంటి ఘటనే జరిగిందని గ్రామంలో కుల బహిష్కరణకు గురైన సభ్యులు ఆవేదన చెందుతున్నారు.కుబీర్ మండలంలోని పార్డికె గ్రామంలో 25 మాల కులస్తులను గ్రామ బహిష్కరణ చేశారు.గ్రామ బహిష్కరణ చేసిన తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకున్న పట్టించుకునే నాథుడే కరువైనట్లుంది ఇక్కడి వ్యవహారం నేటి ఆధునిక కాలంలో సైతం ఇలాంటి వివక్షతలకు పూనకోవడం ఎంతటి సిగ్గు చేటో గమనించాలి.ఎలాంటి చట్ట భద్రత,అనుమతులు లేని గ్రామాభివృద్ధి కమిటీలపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడం ఏంటోనని బహిష్కరణకు గురవుతున్న ప్రజలు ప్రశ్న లేవనేత్తుతున్నారు.అభివృద్ధి మాటున పెత్తనం చెలాయిస్తున్న ఇలాంటి దుష్ట కమిటీలను కట్టడి చేసి శాంతి భద్రతలు కాపాడే అధికారులు మౌనం వీడి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని బాధితులు కోరుతున్నారు.ఇదే విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షులు సాప పండరికి బుధవారం వినతిపత్రం అందజేశారు.సామరస్యంగా సమస్యను పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చినట్లు గ్రామ బహిష్కరణకు గురైన బాధిత సభ్యులు తెలిపారు.

## ధర్మపురి నృసింహుడి హుండీ ఆదాయం లెక్కింపు

**ప్రజాపక్షం / ధర్మపురి :** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురిలోని శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు జరిపారు. గత 74 రోజులకు గాను భక్తులచే హుండీలలో వేయబడ్డ నగదు, కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ. 48,67,803/ నగదు, మిశ్రమ బంగారం 120 గ్రాములు, మిశ్రమ వెండి 6కిలోల 450 గ్రాములు, 20 విదేశీ నోట్లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఏ. చంద్రశేఖర్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు శ్రీనివాస్ చార్యులు, వివిధ స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా బక్రీద్ జరుపుకోవాలి

**ప్రజాపక్షం / ధర్మపురి :** మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ధర్మపురి పుణ్యక్షేత్రంలో ఈ నెల 17న జరుగనున్న బక్రీద్ పర్వదిన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జగిత్యాల జిల్లా ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి అన్నారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ముస్లిం కమిటీ సభ్యులు, హిందూ సంస్థల ప్రతినిధులతో బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి సమావేశం నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ హిందూ ముస్లిం సోదరులందరూ ప్రశాంత వాతావరణంలో కలిసి మెలసి పండుగలను జరుపుకోవాలని, అనవసరమైన ఊహాగానాలతో శాంతిభద్రతలకు ఆటంకాలు కల్పించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉదయ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పశువుల మృత్యువాత

**ప్రజాపక్షం/బెజ్జూర్ :** మంగళవారం కురిసిన గాలివానకి చెట్లు నేలకూలాయి, గాలివాన బీభత్సానికి పలువురు ఇంటి రేకులు లేచిపోయాయి, విద్యుత్ వైర్లు తెగిపోయాయి. బెజ్జూర్ మండల కేంద్రంలోని అప్పాల వెంకమ్మకి చెందిన మూడు గేదెలు విద్యుత్ వైర్లు తగిలి మరణించాయి. వాటి విలువ లక్ష రూపాయలు ఉంటుందని విద్యుత్తు ఆధికారులు స్పందించి తమకి న్యాయం చేయాలని, వాటి ద్వారా వచ్చే ఆదాయంతోనే తాము బతుకుతున్నామని తెలిపారు.

## జెడ్పిటిసి పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బూర్ల వెంకయ్య ను బుధవారం జడ్పీటిసి చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్ పరామర్శించి అనారోగ్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మైదంబండ ఎంపీటీసీ బియ్యాని శ్యామల సదానందం, పోతారం మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ తూడూరి నరేందర్, నాయకులు చల్ల లింగయ్య,బత్తుల అనిల్ కుమార్,దుమాల ప్రవీణ్ కుమార్, తూడూరి శ్రీనివాస్,చింతల సుదర్శన్,తూడూరి నరేష్,గుజ్జుల మొగిలి,తూడూరి రమేష్,బత్తుల రఘు,సాదుల తులసిదాస్, తూడూరి దేవేందర్,బత్తుల వేణు, బయ్యా రిషిత్, తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల జాతర

**ప్రజాపక్షం/ ముత్తారం :** అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల జాతర పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారంలో నిర్వహించారు. జెడ్పిటిసి చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్ మాజీ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ యాదవ్, ఎంపీటీసీ తదితరులున్నారు.

# చదువుతోనే జీవితంలో ఉన్నతస్థితి



**ప్రజాపక్షం/బెజ్జూర్‌:** విద్యార్థులలో సమానత్వం పెంపొందించి, కలిసిమెలిసి చదువుకోవడానికే ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులని ప్రభుత్వం అందిస్తోందని ఎంపిటిసి పర్విన్ సుల్తానా అన్నారు. పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏకగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఒ లక్ష్మి, హెచ్‌ఎం. సునీత, సిసి భద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



**తిర్యాని:**తిర్యాని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఉచిత పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను, ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ బడీడు కలిగిన పిల్లలందరిని బడిలోనే ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లేష్, ఎంఇఒ వెంకటేశ్వర స్వామి, డిఆర్‌డిఒఫ్ తిర్యాని మండల ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, ఐకెపి ఎపిఎం సదానందం, ఎంపిటిసి రాజ్యలక్ష్మి, మహిళాసంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



**కాగజ్ నగర్ :**కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ స్వామిశెట్టి రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్ల తో కలిసి విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. వైస్ చైర్మన్ మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిలర్ పిర్సింగుల జైచందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గిరుగుల లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



**కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియాలో గల ప్రభుత్వ హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ బడిలోనే ఉండాలని, అందులోనూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు



ఆర్‌డిఒ సురేష్ కుమార్, ఎంఆర్‌ఒ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మెప్మా అధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత పాల్గొన్నారు.

**నిర్మల్ రూరల్‌:** పాఠశాలలు పునః ప్రారంభం అయిన సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్ గావ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజస్వ మండల అధికారి రత్న కళ్యాణి,జిల్లా విద్యాధికారి డా.ఏ.రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వవ పాఠశాల విద్యార్థులకు,ప్రభుత్వం ఎన్నో వసతులు,సదుపాయాలు కల్పించిందని,పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలలో నమోదు కావాలని పిలుపునిచ్చారు.మండల విద్యాధికారి శంకర్,ఉపాధ్యాయులు,స్వయం సహాయక సంఘ సభ్యులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**ఇబ్రహీంపట్నం :** బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం కొరకు ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 6న ప్రారంభించి 19 వరకు నిర్వహిస్తుంది. పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్, నోట్ బుక్‌లను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్‌లు మంజూల, అరిసె విజయలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయులు గోల్కొండ నాగరాజు, కోటగిరి వెంకట్, రాజేష్, విశాల్, శ్యామల విద్యార్థులు పాల్గొన్నారు.



**మల్లాపూర్ :** వేసవి సెలవుల దృష్ట్యా గత రెండు నెలలుగా మూసి ఉన్న ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు సెలవులు ముగియడంతో బుధవారం తెరచుకున్నాయి. కాగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రయిమరీ పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠశాలలను అందంగా తీర్చి దిద్ది విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే మిగతా పాఠశాలలో విద్యార్థులకు దుస్తులను, పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.



**నిర్మల్ రూరల్‌:** పాఠశాలలు పునః ప్రారంభం అయిన సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్ గావ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజస్వ మండల అధికారి రత్న కళ్యాణి,జిల్లా విద్యాధికారి డా.ఏ.రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. మండల విద్యాధికారి శంకర్,ఉపాధ్యాయులు,స్వయం సహాయక సంఘ సభ్యులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**నేరడిగొండ:** మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పండుగల బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి భూమారెడ్డి పేర్కొన్నారు.మండలంలోని వడూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం బడిబాట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాట్లాడుతూ బడి బయట ఉన్న విద్యార్థులం



దరూ బడిలో చేరాలని,విద్యాభివృద్ధికి ప్రతి పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేయాలని విద్యార్థులకు అవసరమైన ప్రతి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు.మండల తహసీల్దార్ సంతోష్ రెడ్డి,మండల అభివృద్ధి అధికారి రాజ్వీర్,ఏపీఎమ్ ఉత్తం,ఏపీవొ వసంతరావు,కేజీబీవీ సెక్టోరియల్ అధికారిణి ఉదయశ్రీ,అమ్మ ఆదర్శ పాఠశాలల సెక్రెటరీ,జెట్టి నారాయణ,స్కూల్ కమిటీ చైర్మన్,మండల సమైక్య అధ్యక్షురాలు వనజ,అంగన్వాడీ టీచర్లు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



**రామగిరి :** ప్రైవేట్ పాఠశాలలో దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు.బుధవారం బడిబాట కార్యక్రమం లో భాగంగా రామగిరి మండలంలోని రత్నాపూర.ప్రాథమికోన్నత పాఠశాల లో నిర్వహించిన వెల్కమ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోలపు సదానందం గౌడ్ పాఠశాల ఏ ఏ పీసీ చైర్మన్ శ్రీమతి మన్నాల స్రవంతి రత్నాపూర్ గ్రామ కార్యదర్శి పెండ్లి రమ్య స్పెషల్ ఆఫీసర్ సమ్మిరెడ్డి మాజీ సర్పంచ్ భోగే లింగయ్య, రామగిరి మండల ఆర్గనైజ్ సెక్రెటరీ మార్కొండ సంతోష్ తల్లిదండ్రులు ఏపిసి కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** బడిబాట కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్, గీతా నగర్ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాలకు జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ జిందం కళ చక్రపాణి, డిఆర్‌డిఓ శేషాద్రి, డీఈఓ రమేష్ కుమార్ హాజరై విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ రుక్మిణి, పాఠశాలల హెచ్‌ఎంలు భాగ్య రేఖ, శారద, సెక్టోరియల్ ఆఫీసర్ సతీష్ కుమార్, మండల విద్యాధికారి దూస రఘుపతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి ప్రతినిధి :** పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లిలో గల తెలంగాణా మైనారిటీస్ గురుకుల బాలికల పాఠశాలని బుధవారం సందర్శించి పాఠశాలకు విచ్చేసిన విద్యార్థులకు ఆహ్వానం పలికినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ తెలిపారు.పాఠశాల పరిసరాలను, వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, ఏదైనా సమస్య ఉంటె తన దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్ కు సూచించారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలనువినియోగించుకొని, మంచి విద్య, ఆహారపు, ఆరోగ్య అలవాట్లను సమకూర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.



## పురుగుల మందు సేవించి యువతి ఆత్మహత్య

**ప్రజాపక్షం/తిర్యాని:** తల్లి మందలించిందని క్షణికవేశానికి లోనైన యువతి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తిర్యాని మండలంలో చోటు చేసుకుంది. తిర్యాని ఎస్ఐ చుంచు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భీంజిగూడ గ్రామ పంచాయతీలోని బుగ్గగూడ గ్రామానికి చెందిన ఆత్రం ఇంద్రు బాయి (16) అనే యువతి పురుగుల మందు సేవించి మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. మృతురాలి తల్లి ఆత్రం భీంభాయికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉండగా అందులో నలుగురికి వివాహమై వేరే గ్రామాలలో జీవిస్తున్నారు. కాగా అందులో చిన్న కూతురైన ఇంద్రుబాయి తన తల్లితోనే ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇంద్రుబాయికి సమీప బంధువైన మడావి జాడి తో పరిచయం ఏర్పడి తరచూ అతనితో ఫోన్ లో మాట్లాడుతూ ఉండేదని ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలిసి మందలించినా ఇంద్రు బాయి ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. మంగళవారం మృతురాలి తల్లి ఆత్రం భీంభాయి పెళ్లికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంద్రుబాయి ఇంటిలో కనిపించకపోయేసరికి ఆందోళనకు గురై తల్లి చుట్టుపక్కల వాళ్ళని అడగగా ఆమే గ్రామానికి సమీపంలో ఉన్న కొండపైకి ఎక్కి ఫోన్ మాట్లాడుతుందని వారు తెలుపగా అక్కడికి వెళ్లిన తల్లి ఇంద్రుబాయిని మందలించిందన్నారు. దీంతోకొండపై నుండి కోపంతో వచ్చిన ఇంద్రు బాయి ఇంట్లో ఉన్న పురుగుల మందు డబ్బాను చేతిలో పట్టుకొని తన చేనులోకి వెళ్లి పురుగుల మందు సేవించడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి ఇంద్రు బాయి మృతి చెందిందన్నారు. మృతురాలి తల్లి భీంభాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తిర్యాణి ఎస్ఐ తెలిపారు.

## క్రాంతి ఉన్నత పాఠశాల అపూర్వ సమ్మేళనం



**ప్రజాపక్షం/మందమర్రి :** మందమర్రి పట్టణంలోని స్థానిక అంగడిబజార్ ప్రాంతంలో గల క్రాంతి ఉన్నత పాఠశాల 2009/10 బ్యాచ్ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాకి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు, గురువులు ఒకే వేదిక పై కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను తలచుకుంటూ చిన్నపిల్లలై పరస్పరం యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారు ఉన్నతస్థితి కి రావడానికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సుధాకర్, సురేష్, బాలాజీ, రాజేందర్, తిరుపతి లను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలను అందించారు. ఇంతటి మధురమైన కార్యక్రమంను నిర్వహించిన నిర్వాహకులు అభిలాష, ప్రేమ్, సందీప్ ప్రవల్లిక, కవిత లను పలువురు అభినందించారు.

## అనాథ బాలికలకు చేయూత



**ప్రజాపక్షం/సోన్‌:** మండలంలోని సిద్దులకుంట గ్రామంలో అనాథ పిల్లలను బాలల పరిరక్షణ అధికారులు మంగళవారం అక్కున చేర్చుకున్నారు.ఈ సందర్భంగా బాలల పరిరక్షణ అధికారులు శ్రీనివాస్,షేర్ నరేందర్ మాట్లాడుతూ గ్రామాల్లో అనాథ పిల్లలుంటే 1098కు సమాచారం అందించాలని కోరారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు లక్ష్మణ్, నరేందర్, మమత, గంగామణి, తదితరులున్నారు.

# నీట్ లీకేజీపై నిరసనలు పట్టవా?

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించారని, దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం, మరల వారి పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన అనుమానాలకు బలాన్నిస్తుందన్నారు. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పినప్పటికీ వారి మాటను పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభ గల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై విచారణ జరిపించాలి.ఏఐఎస్ఎఫ్‌నాయకులు పొన్నం భాస్కర్, హరీష్, నవీన్, లావణ్య, మమత, వనిత, సుమలత పాల్గొన్నారు.

## వృద్ధుని ఆత్మహత్య

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన నూనెటి పర్వతాలు (62) పురుగుల మందు సేవించి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పురుగుల మందు సేవించిన క్రమంలో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గం మధ్యలో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియజేయాల్సి ఉంది. మృతునికి భర్య, కొడుకు, కూతురు ఉన్నారు.

## ముకాస గ్రామ అధ్యక్షునిగా కాంతయ్య

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షునిగా తోట కాంతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కొట్టె నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మురళి, ప్రచార కార్యదర్శిగా గాండ్ల నర్సింగం, కోశాధికారిగా గాండ్ల రవి (డీలర్) ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని కాపు సంఘం నాయకులు, సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి అద్యక్షుడు కాంతయ్య తెలిపారు.

## ఘనంగా శ్యామలాంబ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్యాల గ్రామం లో గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్వంలోభారత స్వతంత్ర సమరయోధురాలు పాల కొడేటి శ్యామలాంబ జయంతి నీ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ1932 లో శాసనొల్లంఘన ఉద్యమం లో పాల్గొన్నందుకు ఏడు నెలల జైలు శిక్ష అనుభవించారని 1941 లో సత్యగ్రహ ఉద్యమం లో పాల్గొన్నందుకు ఆరు నెలల జైలు జీవితం గడిపారని ముఖ్యంగా యువతలో దేశభక్తి పెంపొందించాలని యువజన సమావేశాలు నిర్వహించి ఉద్యమ స్ఫూర్తిని వెలిగించడం జరిగిందని1946 నుండి 1953 వరకు రాజమండ్రి పురపాలక సం ఘం సభ్యురాలుగా పని చేశారని శ్యామ లాంబ విగ్రహాన్ని రాజమండ్రి లోని పాల్ చౌక్ లో ఉన్న స్వతంత్ర్య సమరయోధుల పార్క్‌లో పెట్టడం జరిగిందని ఆమె అన్నారు.

## విద్యార్థులు హాజరయ్యేలా చూడాలి

**ప్రజాపక్షం /రామగిరి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్ పి. శ్రీనివాస్ ఉపాధ్యాయులకు సూచించారు.బుధవారం ఎంపీడీవో శైలజ రాణి తో కలిసి ఆయన రామగిరి మండలంలోని ఉప్పర్ల కేసారం, పన్నూరు గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలతో పాటు కస్తూర్బా పాఠశాలను సందర్శించి పాఠశాలలో వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం భుజించి మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వాయిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి ఆదేశాల మేరకు డిప్యూటీ ఇంజనీర్స్, ఏడిఈ, ఏఈ సెక్షన్ కార్యాలయాల నందు ప్రతి సోమవారం ఉదయం 930 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అదేవిధంగా ఎస్సీ కార్యాలయం నందు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో తెలియ జేయాలని బొంకూరి సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## పారదర్శకంగా సీట్ల కేటాయింపు పూర్తి

### అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిన పారదర్శకంగా పూర్తి చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు ప్రవేశాలకు సీట్ల కేటాయింపు ప్రక్రియను దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, 202425 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలో గల బెస్ట్ అవైలబుల్ స్కూల్స్( రెసిడెన్షియల్ & నాన్ రెసిడెన్షియల్) క్రింద పాఠశాలల్లో ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 139 మంది దరఖాస్తు చేసుకోగా (70) సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 118 మంది దరఖాస్తు చేసుకోగా (73) సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగిందని, మొత్తం 143 సీట్లు ఎంపిక చేయగా 10 శాతం అదనంగా 14 సీట్లు రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించి, దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ పద్ధతిన పారదర్శకంగా సీట్ల కేటాయింపు చేసినట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలేశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, గురుకుల ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ జె.జె. థెరిస్సా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు స్పోర్ట్స్ పిరియడ్ ఉండాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రతిరోజూ పాఠశాలల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ పీరియడ్, లైబ్రరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యా యులకు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వేసవి సెలవుల అనంతరం పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో న్యూట్రి గార్డెన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చూడాలని అన్నారు. పాఠశాల కిచెన్ షెడ్ ను పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పాఠశాలకు వచ్చే బియ్యం నాణ్యతను పరిశీలించి తీసుకోవాలని, నాణ్యమైన బియ్యం రాని పక్షంలో వెంటనే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అనుగుణంగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, టాయిలెట్లలో టైల్స్ వేయాలని, వాటిని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాత్రి పూట పాఠశాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూడాలని, దీనికి గ్రామ పెద్దల సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులతో ముచ్చటించారు. సమ్మర్ హాలిడేస్ ఎలా గడిపారంటూ విద్యార్థులను ప్రశ్నించారు. మన జీవిత స్థాయిని, జీవన విధానాన్ని విద్య మాత్రమే మార్చగలుగు తుందని, మన పూర్వపు తరాల వారికి రాని అవకాశం మనందరికీ వచ్చిందని, మనకు అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ రోజూ చదువుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరుకావాలని, చిన్నతనం నుంచి మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని, బయట జంక్ ఫుడ్ తినవద్దని, ప్లాస్టిక్ వస్తువులలో ఇచ్చే ఆహారం ఎట్టి పరిస్థితుల్లోనూ తినవద్దని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని, జీవితంలో మొట్ట మొదటి పబ్లిక్ పరీక్షలు పదవ తరగతిలో ఎదుర్కొంటామని, మంచి మార్కులతో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని, టీచర్లు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని, మన స్నేహితులు పాఠశాలకు రెగ్యులర్ గా రాని పక్షంలో వారి వెంటపడి రెగ్యులర్ గా వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో ఇక నుంచి ప్రతి రోజు స్పోర్ట్స్, లైబ్రరీ పీరియడ్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలు ఆడటానికి కేటాయించాలని, లైబ్రరీ పీరియడ్ సమయంలో మంచి పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/ముత్తారం:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి సూచించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల ప్రత్యేక అధికారి పాఠశాల ప్రారంభం రోజునే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంత పనులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతతో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపిఓ బైరి వేణు మాధవ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజుకు శ్రీ మహానంది పురస్కారం



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ రాజు అనే మ్యారేజ్ బ్యూరోకు శ్రీ మహానంది పురస్కారం అవార్డు హైదరాబాదులోని రవీంద్రభారతిలో బుధవారం అందజేశారు.తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మరియు శివతేజ ఆధ్వర్యంలో అవార్డులను అందజేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ రాజు సామాజిక సేవలో భాగంగా పేద జంటలకు వివాహాలు జరిపించడంలో కృషిచేసిన రాజుకు 2023,2024 ఉత్తమ బ్యూరోగా ఎంపిక చేసి ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఎంపీ ఆర్ కృష్ణయ్య బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు,బల్లి లక్ష్మణ్ గౌడ్, దైవాజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులసమ్మేళనం

**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలం కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల 2007/2008 బ్యాచ్ చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారంసెంటనరీకాలనీ కమిటీహాల్లో నిర్వహించారు.అందరూ ఒక చోట చేరి తమ బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చాలా ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడారు. కలవచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ మరియు ఉపాధ్యాయులు రాజేశ్వరరావు, రవీందర్ రెడ్డి, సత్యవతి, లక్ష్మణ్, రమేష్ ,కుమార్,లతో పాటు పింగిలి శ్రావణ్, బూస అజయ్, మెట్టు సతీష్, అనవేణ రమేష్ , చెలుపురి వెంకటేష్ బర్ల సంధ్య కొట్టే షామిలి ,గడ్డం మనీషా , బొమ్మనవేని స్వప్న విద్యార్థుల కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# ఆరంతస్తుల భవనానికి షోకాజ్ నోటీసు జారీ

### ఉలిక్కిపడ్డ టౌన్‌ప్లానింగ్ అధికారులు

### ప్రజాపక్షంఎఫెక్ట్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**కరీంనగర్ శివారు పద్మనగర్‌లో అనుమతి లేని ఆరంతస్తుల పేరున్న పాఠశాల భవనానికి షోకాజు నోటీసు జారీ చేశారు. ఈ నెల 11న "ఆరంతస్తులకు అనుమతి ఏది?" అనే శీర్షికన ప్రజాపక్షంలో ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. నగర పాలక సంస్థలో టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యాన్ని అద్దం పట్టేలా యేడాదిగా చర్యలకు వెనుకడుగు వేసిన విధానంపై కథనం ప్రచురితమైంది. 999 చదరపు అడుగుల గృహ నిర్మాణానికి అనుమతులు పొందగా సుమారు లక్ష చదరపు అడుగుల ఆరంతస్తుల భవన సముదాయం నిర్మించి పాఠశాల నిర్వహణ కొనసాగిస్తున్నారు. అట్టి భవన సముదాయానికి యేడాదికి లక్షల్లో పన్ను చెల్లించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కేవలం సంవత్సరానికి రూ.33312 పన్ను చెల్లిస్తున్నారు. ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయానికి గండి కొడుతున్నారు. అట్టి ఆరంతస్తుల భవనానికి సరైన అనుమతులు లేవని సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు బేఖాతరు చేస్తూ వచ్చారు. యేడాదిలో ఓసారి హియరింగ్‌కు హాజరు కానప్పటికీ చర్యలు తీసుకోలేదు. మరోసారి తాజాగా సంబంధిత భవన యజమానికి నోటీసులు జారీ చేశారు. వారంలోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అయితే నగరపాలక సంస్థ కమిషన్ ద్వారా అట్టి భవనాన్ని సీజ్ చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

## భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి..

**ప్రజాపక్షం/మంథని:**పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు కేటాయించిన భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, టౌన్ అధ్యక్షుడు నాగెల్లి జానీలు మంథని తహశీల్దార్ రాజయ్యకు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లి గ్రామంలో సర్వే నం,165లో గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి శ్రీధర్‌బాబు నిరుపేదలైన దళితులు, ముస్లింలకు ఇండ్ల స్థలాలకు భూమిని కేటాయించడం జరిగిందని, ఆ భూమిని కొంతమంది ఆక్రమించుకుని నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు.ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిగి భూమి ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని నిరుపేదలకు న్యాయం చేయాలని వారు వినితిపత్రంలో కోరారు.

## ప్రజాపాలన దరఖాస్తుకు మరో అవకాశం

**ప్రజాపక్షం/మంథని:** ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిపొందేందుకు ప్రజాపాలన దరఖాస్తులకు మరో అవకాశం కల్పించడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్‌కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాల కోసం అర్హుల నుంచి ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అయితే గతంలో ఇచ్చిన దరఖాస్తుల్లో తప్పులు సరి చేసుకోవడం, దరఖాస్తు చేసుకోని వారి కోసం మరో అవకాశం కల్పించినట్లు ఆమె తెలిపారు. గతంలో తప్పుగా దరఖాస్తు చేసుకుని పథకాలు లబ్ధి పొందలేక పోయారని, మరికొంత మంది దరఖాస్తు చేసుకోలేదన్నారు. ఇలాంటి వారి కోసం ప్రభుత్వం వెసలుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుతో పాటు సంబంధిత పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో సంప్ర దించాలని ఆమె కోరారు.

## నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/మంథని:**కార్పోరేట్ స్థాయిలో విద్య అందించాలనే లక్ష్యంతోముందుకు సాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పెద్దపల్లి జెడ్పీ సీఈఓ నరేందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో మౌళిక సదుపాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఒక మంచి లక్ష్యంతో ముందుకు సాగుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లోచదువుకునే పేద విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం కోసం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరు తమపిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత విద్యా సంవత్సరంలో కన్నాల పాఠశాలలో పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ప్రభుత్వ పాఠశాలల పనితీరుకు నిదర్శనమన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీడీఓ పూర్ణచందర్, ఎంఈఓ దాసరి లక్ష్మి, పాఠశాల హెచ్ఎం హరి ప్రసాద్, ఏఈ అనుదీప్, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ గుడిసె గట్టయ్య, వీఓ అధ్యక్షురాలు రమ, పీఏసీఎస్ హెచ్ఎం మంథని మధు, రాధిక ఉన్నారు.

## నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోం

### కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాజు



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇంకోసారి ఇలా జరిగితే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాజు అన్నారు. బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్లేయర్స్, స్కాం అంటూ ఎలాంటి ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే నిందలు వేయడం సరికాదని అన్నారు. వ్యక్తిగతమైన మైలేజ్ పెంచుకోవడానికి కౌశిక్ రెడ్డి చీప్ ట్రిక్స్ ఉపయోగిస్తున్నారని అన్నారు. దమ్ముంటే ఆధారాలతో రావాలని సవాల్ విసిరారు. కౌశిక్ రెడ్డి రాజకీయం చేయకముందే పొన్నం ప్రభాకర్ రాజకీయంగా గొప్ప స్థాయిలో ఉన్నారని అన్నారు. మంత్రిపై ఇంకోసారి పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తే ఎక్కడికక్కడే అడ్డుకుంటామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, వైస్ ఎంపీపీ మాడుగుల ఎడ్రా, కిషోర్ కుమార్, మాచర్ల సదానందం గౌడ్, శ్రవణ్ కుమార్, సంపత్ కుమార్, షకీల్, మహేష్ కుడికంతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం ఆర్జీ3 ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తున్నా పి. ఎలీషా, జీ.ఎం స్టోర్స్ కార్పోరేట్ గా పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా జిఎం కార్యాలయంలో బుధవారం ఆర్జీ 3 ఏరియా జీ.ఎం ఎన్. సుధాకర రావు ఏ.పి.ఎ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జి.ఎం లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. జీ.ఎం స్టోర్స్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతారామం, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాక్రిష్ణ, కె.రాజేందర్ , ఎన్.రమేష్ ,ఫైనాన్స్ ఎ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఎస్.వో. టు. జీ.ఎం లు జీ. రఘుపతి, బి. సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట రమణ, డి.జీ.ఎం, ఐ. ఈ. డి కే.చంద్రశేఖర్, ఫారెస్ట్ డి.జి.ఎం బి.కర్ణ, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పి.రాజా రెడ్డి,ఏరియా సెక్యూరిటి అధికారి ఇ.లక్ష్మి నారాయణ,పర్చేజ్ అధికారి ఇ.నాగేశ్వర రావు లతో పాటు ఇతర గనుల,విభాగాల అధిపతులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ సౌరభాలను విశ్వవ్యాప్తం చేసిన సినారె

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** సాహితీ సౌరభాలను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు సినారె అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ రూరల్ మండలం హన్మజీపేట గ్రామంలోని సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవితా కర్పూర క్షేత్రంలో మహాకవి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత సింగిరెడ్డి నారాయణ రెడ్డి సినారే వర్ధంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. సినారే ఘాట్ లో నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడారు. తెలంగాణ సాహితీ సౌరభాలను విశ్వంభరతో విశ్వవ్యాప్తం చేసి, తెలుగు కవితను మహోన్నత స్థాయిలో నిలిపిన జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ఆచార్య డాక్టర్ సినారె సింగిరెడ్డి నారాయణరెడ్డి అని అన్నారు. కవిగా, రచయితగా, గేయ కావ్య కృతికర్తగా, పరిశోధకుడిగా, విద్యావేత్తగా, సినీ గీతాల రచయితగా తనదైన శైలిలో పద సోయగాలను ఒలికిస్తూ సాహితీ ప్రస్థానాన్ని కొనసాగించిన సృజనకారుడు సినారె అని అన్నారు. ఆ మహనీయుడు మన ప్రాంతానికి చెందిన వారు కావడం మనకు చాలా గర్వకారణం అన్నారు. కవులకు, కళాకారులకు ఎల్లలు లేవన్నట్లుగా సినారెకు మరణం లేదన్నారు. మన ప్రాంతం గురించి వారు పాటల రూపంలో మన ప్రాంతం గొప్పదనాన్ని వివరించడం చాలా ఆనందదాయకమన్నారు. వారు 85 గ్రంథాలను రచించడం అంటే మాటలు కాదన్నారు. వారి రచనల ద్వారా ఎంతో మంది స్ఫూర్తి పొందారని పేర్కొన్నారు. సినారెకు ప్రభుత్వ పరంగా వర్ధంతి, జయంతి నిర్వహించడం, ట్యాంకు బండ్ పై వారి ప్రతిమలు ఏర్పాటుకు సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానున్నారు. రానున్న రోజుల్లో వారి గౌరవాన్ని పెంచే విధంగా కార్యక్రమాలు చేపడతమన్నారు. గతంలో సినారె రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో ప్రభుత్వ విప్ జిల్లా పరిషత్ సభ్యులుగా ఉన్నపుడు వారి మధ్య జరిగిన విషయాలను గుర్తు చేశారు. సినారె కు దేశంపై ఉన్న ప్రేమకు వారి పిల్లలకు పెట్టిన పేర్లే నిదర్శనం అన్నారు. ఆ మహనీయులని గౌరవించుకోవడం ఈ ప్రాంత బిడ్డలుగా మనకు గర్వకారణం అన్నారు. వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు.

## కళాకారునికి ఆర్థిక సాయం



**ప్రజా పక్షం /రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం సీనియర్ కళాకారులు చిప్పకుర్తి సత్యనారాయణ ( సత్యకళ ఆర్ట్స్ ) కుమారుడు చిప్పకుర్తి రాజశేఖర్ ఇటీవల మరణించగా వారికి పెద్దపల్లి జిల్లా తోటి కళాకారులు ఆర్థిక సహాయం 6850 రూపాయలు బుధవారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రాజశేఖర్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి తోటి కళాకారులు సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మోహన్, మోహన్ ఆర్ట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాదే రాజలింగు ,ఇందు ఆర్ట్స్ ,రాకం వేణు ,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యకే ప్రభుత్వం కృషి

**ప్రజాపక్షం/చందుర్తి:** పాఠశాల దశలో విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. 2024/ 25 విద్యా సంవత్సర ప్రారంభం సందర్భంగా బుధవారం మండలంలోని నరసింగాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్ ఎంపీపీ బైరవని లావణ్య రమేష్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

### మర్రిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో..

మండలంలోని మర్రిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. వేసవి సెలవుల అనంతరం నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభం సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యునిఫాం ను ఎంపిటిసి దారం కావ్య బాల్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు, అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల విద్యా బోధన, కంప్యూటర్ విద్యతో పాటు డిజిటల్ రూపంలో విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోనికి వచ్చిందని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, దారం బాల్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్ పర్సన్ బైరగోని అనిత, ఉపాధ్యాయులు గంగనర్సయ్య, సావిత్రి, వేణు, రవి, మేడికాల అంజయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రపూర్ బస్ పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం/మంథని:**మంథని నుంచి చంద్రపూర్‌కు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటీకార్ కిషన్‌జీ మంథని డిపో మేనేజర్ రాజశేఖరంకు వినతిపత్రం అందజేశారు. బుధవారం డిపోమేనేజర్‌ను కలిసి ఇక్కడి ప్రయాణికుల పరిస్థితులను వివరించారు. గతంలో మంథని డిపో నుంచి చంద్రపూర్‌కు బస్సును నడిపించేవారని, ఆ బస్సును రద్దు చేయడం వల్ల చంద్రపూర్‌కు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో మాదిరిగానే చంద్రపూర్ బస్సును నడిపించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పర్శవేన మోహన్‌యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అజీంఖాన్, నాయకులు ఇందారపు సదయ్య, కునుగురి బాబు, కన్నబోయిన ఓదెలు,పర్వతాలున్నారు.